www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్
Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి
ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు
సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 | సంచిక : 10 | 05-12-2022 | పుటలు : 4


# నాక్ B+ గుర్తింపు

## ఉన్నతాధికారుల ప్రశంసలు - హార్ధిక సమావేశం




### అభిప్రాయ మాలిక

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తొలిసారిగా నాక్ బి ప్లస్ గుర్తింపు సాధించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జె.శ్యామలరావు ఐఎఎస్., ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి లు వీసీ జగన్నాథరావును అభినందించారు. అలాగే యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన హార్ధిక సమావేశంలో వీసీ కృషిని అతిథులు ప్రశంసించారు.








## సమష్టి కృషితో నాక్ సాధించాం

### అందరి సహకారంతో నాక్ గుర్తింపు సాధించాం



నవంబర్ 22వ తేదీన నాక్ బి ప్లస్ గ్రేడ్ వచ్చింది. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అందరి సహకారంతో నాక్ గుర్తింపును సాధించాం. నేను బాధ్యతలు చేపట్టిన తరువాత అన్ని సర్టిఫికెట్లు సాధించాలనే లక్ష్యంతో పని చేసి ఐ.ఎస్.ఓ, ఎ.ఐ.సి.టి.ఇ. నేడు నాక్ గుర్తింపు వంటి విజయాలు సాధించాం. విశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలనే ప్రయత్నాలలో భాగంగా National Assessment and Accreditation Council (NAAC) గుర్తింపు వచ్చింది. కోవిడ్ కాలంలో కూడా వెబినార్స్ రూపంలో విద్య, విజ్ఞానాలను వ్యాప్తి చేసాం. తక్కువ కాలంలో ఎక్కువ వెబినార్స్ నిర్వహించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డులు సాధించాం. నాకు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని నా కాంట్రిబ్యూషన్ గా విశ్వవిద్యాలయాన్ని అకడమిక్ గా అభివృద్ధి చేసి, విశ్వవిద్యాలయానికి అవసరమైన సర్టిఫికెట్టులను సాధించాం. నాక్ గుర్తింపు ద్వారా దూరవిద్యాకోర్సులు, సి.ఎస్.ఆర్. ఫండ్స్ తీసుకువచ్చి విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చు. సైన్స్ లో రిసెర్చ్ మరింత పెంపొందించుకోవాలి తద్వారా భవిష్యత్ లో మంచి గ్రేడ్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. నాక్ గుర్తింపు సాధించిన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు.

**వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు**
**ఉపకులపతి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం**

## నాక్‌తో నన్నయ ప్రత్యేకత



నాక్ సాధించాలనే సంకల్పంతో మనందరిని ముందుకు నడిపిస్తూ, నేడు నాక్ బి ప్లస్ గ్రేడ్ సాధించడానికి కృషి చేసిన వీసీ జగన్నాథరావు గారికి అభినందనలు. వ్యక్తికి వ్యక్తిత్వాన్ని బట్టి, పదవిని బట్టి గౌరవం, సంస్థకు గుర్తింపులను బట్టి గౌరవం వస్తుంది. ఉన్నత విద్యలో 12బి, నాక్ గుర్తింపులు విశ్వవిద్యాలయ ప్రత్యేకతను చాటిచెబుతాయి. 30.06.2020 వ తేదీన నాక్ కు సంబంధించిన వాట్సప్ గ్రూప్ ను క్రియేట్ చేసారు. నాటి నుండి నాక్ వర్క్స్ ప్రారంభం అయ్యాయనే చెప్పాలి. ఎంతో కృషి చేసిన వీసీ జగన్నాథరావు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

**ఆచార్య టి.అశోక్, రిజిస్ట్రార్**

## నాక్ ద్వారా నేషనల్, గ్లోబల్ విజిబులిటీ



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి తొలిసారిగా నాక్ గుర్తింపు రావడం ద్వారా నేషనల్, గ్లోబల్ విజిబులిటీ లభించింది. త్వరలో విశ్వవిద్యాలయానికి రూసా నిధులు వస్తాయని, విశ్వవిద్యాలయ ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తుందని ఆశిస్తున్నాం. సమర్థవంతమైన కుటుంబ యజమాని మాదిరిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ కుటుంబాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు ముందుకు నడిపిస్తున్నారు.

**ఆచార్య ఎస్.టేకి**
**ఓ.ఎస్.డి., ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్**

# సంపాదకీయం



## మంత్రణం

అటు కౌరవసేన. ఇటు పాండవసేన. మధ్యలో నరనారాయణులు. కురుక్షేత్ర సంగ్రామంలో ఇది ఒక మహత్తర ఘట్టం. అది గురుశిష్య సంబంధమో, మిత్ర బంధమో, లేదా బంధుత్వమో! అర్జునునిలో మానసిక బలహీనతను, కృష్ణునిలో సైకాలజిస్టును దర్శించే సన్నివేశమది. అటు ఇటు బంధు వర్గం.యుద్ధం చేయాలి. చావు, బ్రతుకు అంతే. గుండెబలమున్న గొప్ప విలుకాడు. బంధువులంటే ప్రేమ. కానీ తీవ్ర అనిశ్చితి. మహావీరునికి కలిగిన తాత్కాలిక దైన్యం. సివియర్ యాంగ్జయిటీ. ఆయుధాలను వదిలేసి దుఃఖంతో కూలబడ్డాడు. తన విషాద యోగాన్ని వెళ్లగక్కాడు.

మానసిక వైద్యునిలా సావధానంగా అంతా విన్నాడు కృష్ణుడు. ఒక మహావీరుని నోట్లో నుంచి వచ్చిన దీనమైన భాషను విన్నాడు. అర్జునుని మనసును చుట్టుకున్న మాయపొరను తొలగించాలనుకున్నాడు. మనసు మర్మం తెలిసిన సైకాలజిస్ట్ కాబట్టి చాలా సున్నితంగా మొదలుపెట్టాడు. సందేహాలన్నిటికీ సహేతుకమైన సమాధానాలిచ్చుకుంటూ వచ్చాడు. అదొక గొప్ప కౌన్సిలింగ్!!

ధర్మసంస్థాపనకు అవతారలెత్తిన వాడు ఆ మాత్రం గొప్పగా మాట్లాడగలడు. సైకాలజిస్ట్ అయ్యాడు. మనో వ్యాకులతను పోగొట్టి కాసేపు కర్తవ్య నిర్వహణను ప్రబోధించాడు. ఒక అరగంట ఏడువందల చిన్నచిన్న వాక్యాలతో సంభాషించాడు. అరణ్య అజ్ఞాతవాస కాలాల్లో ప్రదర్శించిన వీరత్వాన్నీ, ధీరత్వాన్ని గుర్తు చేసి మానసిక బలహీనత నీచమైందని చెప్పి లేచి నిలబడమన్నాడు. ఆత్మవిశ్వాసమనే కర్మయోగాన్ని నూరిపోశాడు. అవసరం లేని దానికి దుఃఖిస్తున్నావని చెప్పాడు.

అర్జునుని మెదడులోని కలుపు మొక్కలు తీసి సేద్యానికి వీలైన సుక్షేత్రాన్ని సిద్ధంచేసి కురుక్షేత్రానికి పురిగొల్పాడు. నెగిటివ్ స్వభావాన్ని పోగొట్టే శాస్త్రీయ ప్రక్రియలన్నీ అవలంబించాడు. మనసు కంటే ఉన్నతమైన బుద్ధి గొప్పతనాన్ని తెలియపరిచాడు. మైండ్ మేనేజ్మెంట్ గురించి ఒక క్లాసు తీసుకున్నాడు. చివర్లో విశ్వరూపం అనే బోధనోపకరణం చార్టు తీసి ప్రదర్శించాడు. ఇంక అర్జునునికి సెకండ్ ఒపీనియన్ కోసం ఎవరి దగ్గరకి వెళ్ళక్కర్లేని స్థితిని కలిగించాడు. కర్తవ్య బోధ చేశాడు.

అల్పాక్షరాల్లో అనల్పార్థాన్నిచ్చే ఆ చిన్న చిన్న వాక్యాలే గీత! ఒక్కొక్క అధ్యాయం ఒక్కొక్క మానసిక జాడ్యాన్ని పోగొట్టింది. వైద్యం పూర్తయింది. అర్జునుడు కర్మయోగిలా విల్లంబులు తీసుకొని నిలబడ్డాడు. నరుడు విజయుడయ్యాడు. కృష్ణుడు మనకిచ్చిన స్టేట్మెంట్ – *"You are Your Destiny"*

*గీతా జయంతి శుభాకాంక్షలు!!*

## నన్నయకు నాక్ రాజమకుటం



2006వ సంవత్సరంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రారంభమైనప్పటి నుండి ఎన్నో అవరోధాలను అధిరోహించుకుంటూ నేడు ఈ స్థితికి వచ్చాం. ప్రస్తుతం నన్నయ విశ్వవిద్యాలయం సాధించిన నాక్ గుర్తింపు రాజమకుటం వంటిది. విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేక గుర్తింపు వీసీ జగన్నాథరావు గారి నాయకత్వంలో లభించింది. ఇది ఎంతో ఆనందించాల్సిన సమయం.

**ఆచార్య కె.శ్రీరమేష్**
**ఈసీ మెంబర్, నాక్ కోఆర్డినేటర్**

## ఫస్ట్ సైకిల్‌లో బిప్లస్ సాధించడం విశేషం



2006 నుండి 2014 వరకు రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల పరిసరాలలో అద్దె భవనాలలో నన్నయ విశ్వవిద్యాలయం నడిచింది. 2014 నుండి 2022 వరకు ప్రస్తుతం ఉన్న సొంత స్థలంలో క్రమంగా అభివృద్ధి సాధిస్తున్నాం. తొలివిడతలోనే నాక్ బి ప్లస్ గుర్తింపును ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సాధించడం విశేషం. నేడు ప్రధాన వర్సిటీలుగా చెప్పుకుంటున్నవన్ని ఫస్ట్ సైకిల్ లో బి ప్లస్ గ్రేడ్ ను సాధించాయి. వీసీ జగన్నాథరావు గారి ప్రోత్సహం, కృషి ఫలితంగా నాక్ గుర్తింపును సాధించాం.

**డా.కె.వి.స్వామి, నాక్ ఎక్జిక్యూటీవ్ కోఆర్డినేటర్**

## అన్ని విభాగాలు అద్భుతంగా తీర్చిదిద్దారు



అకడమిక్స్, ఆల్ బాడీ రికగ్నేషన్స్ లభించాయి. ఐ.క్యూ.ఎ.సి. ఎగ్జిక్యూటీవ్ కోఆర్డినేటర్ డా.కె.వి.స్వామి ఎంతో పట్టుదలతో నాక్ గుర్తింపుకు కావల్సిన సమాచారాన్ని సేకరించారు. అన్ని విభాగాలు తమతమ విభాగాన్ని బాగా ప్రెజేంట్ చేసుకోవాలని ప్రయత్నాలు చేసి విభాగాలను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఇదే పరిస్థితులను మేయింటెన్ చేసుకుంటూ భవిష్యత్ లో మరిన్ని విజయాలను సాధించవచ్చు.

**ఆచార్య పి.సురేష్ వర్మ డీన్, అకడమిక్ అఫైర్స్**

## అన్ని విభాగాలు బలోపేతం అయ్యాయి



ఉపకులపతి ఆచార్య జగన్నాథ రావుగారు బాధ్యత తీసుకున్న దగ్గర నుండి విశ్వవిద్యాలయంలో అన్ని విభాగాలు బలపడుతూ వచ్చాయి. ముఖ్యంగా ఐఎస్ఓ, ఏఐసిటిఈ, నేక్ బి ప్లస్ సాధించడమనే మూడు లక్ష్యాలను ఆయన చేరుకున్నారు. విశ్వవిద్యాలయం యొక్క రూపం మారి ఒక కొత్త శకం ప్రారంభమైంది. కేంద్ర గ్రంథాలయం కూడా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా తీర్చిదిద్దబడింది.

**ఆచార్య కె.రమనేశ్వరి**
**యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ**



## భూగర్భశాస్త్రము నీతికి నిదర్శనం

వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు ప్రముఖ భూగర్భశాస్త్ర ఆచార్యునిగా, డెల్టా స్టడీస్ డైరెక్టర్ గా క్రమపద్ధతిలో నీరు ప్రవహిస్తుందనే నీతిని అనుసరిస్తూ నన్నయ విశ్వవిద్యాలయానికి ఐ.ఎస్.ఓ., ఎ.ఐ.సి.టి.ఇ., నాక్ గుర్తింపులను వరుస క్రమంలో సాధించారు. జగన్నాథరావు గారి నాయకత్వంలో విశ్వవిద్యాలయం గుర్తింపులను సాధించడం, వారితో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది. విశ్వవిద్యాలయం భవిష్యత్ లో మరింత ప్రగతిని సాధించే విధంగా అందరూ కృషి చేయాలని ఆశిస్తున్నాను.

**డా.వి.పెర్సిస్, ప్రిన్సిపాల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్**

## వర్సిటీలో కనిపించే దేవుడే జగన్నాథరావు గారు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, విశ్వవిద్యాలయానికి పరిపూర్ణత తీసుకువచ్చి విశ్వవిద్యాలయంలో కనిపించే దేవుడే వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన నాక్ గుర్తింపును విశ్వవిద్యాలయానికి తీసుకువచ్చారు. గోదావరి జిల్లాల ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరుస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ప్రజలంతా వీసీ జగన్నాథరావు గారి కృషిని అభినందిస్తున్నారు. మరో కాటన్ గా జగన్నాథరావు గారు పని చేస్తున్నారు. వీసీ నాయకత్వంలో నన్నయ మరింత అభివృద్ధి చెందుతుంది.

**డా.కె.సుబ్బారావు,**
**ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్**

## మంచి మాట



**ఈ ప్రపంచంలో మన చేతలే మన భావి జీవితాన్ని నిర్ధారిస్తాయి.**

*All our actions in this world will determine our future life.*

– స్వామి వివేకానంద

## నన్నయకు నాక్ గ్రేడ్ మైలురాయి



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నాక్ గుర్తింపు సాధించిన వీసీ ఆచార్య జగన్నాథరావుగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. అనేక లక్ష్యాలను సాధించాలనే ఆలోచనలతో వీసీ గారు చేసిన ప్రయత్నాలు సఫలీకృతం అయ్యాయి. నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గ్రేడ్ ఒక మైలురాయి. ఇది ఆరంభం భవిష్యత్ లో మరిన్ని మైలురాళ్ళను అధిరోహించాలని కోరుకుంటున్నాను.

**ఆచార్య డి.జ్యోతిర్మయి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్**

## విశ్వవిద్యాలయ చరిత్రలోనే మహోన్నతమైన ఘట్టం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ చరిత్రలోనే నాక్ గుర్తింపు అద్భుతమైన ఘట్టం. ఫస్ట్ సైకిల్ లోనే నాక్ బి ప్లస్ గ్రేడ్ సాధించడం గొప్ప విషయం. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారి కృషి అభినందనీయం. నాక్ సాధనకు కృషి చేసిన సభ్యులందరికీ అభినందనలు. నాక్ గుర్తింపు సాధించిన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు.

**డా.బి.జగన్మోహనరెడ్డి, ఈసీ మెంబర్**

## పురోగతే విజయం



వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారి నాయకత్వంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంతో పురోగతిని సాధించింది. మన విశ్వ విద్యాలయానికి ఉన్న వనరులు, వసతులను, నాణ్యత ప్రమాణాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకుంటూ మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. అనుబంధ కళాశాలలు కూడా నాక్ గుర్తింపును సాధించే దిశగా అడుగులు వేయాలని కోరుకుంటున్నాను.

**డా.ఎన్.ఉదయభాస్కర్ డీన్, స్టూడెంట్ అఫైర్స్**

## వీసీ వర్సిటీ స్టాండర్స్ సెట్ చేశారు



యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కు ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు సాధించడానికి ఎన్నో ప్రయత్నాలు చేసాం. చివరకు వీసీ జగన్నాథరావుగారి సంకల్పంతో ఇంజనీరింగ్ కాలేజ్ కి ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపును తీసుకువచ్చారు. విశ్వవిద్యాలయానికి కావల్సిన అన్ని సర్టిఫికేషన్స్ లను తీసుకువచ్చారు. వీసీ జగన్నాథరావుగారు ఆదికవి నన్నయ యూనివర్సిటీ అకడమిక్ స్టాండర్డ్స్ ను సెట్ చేసారు. నాక్ కమిటీల్లో పని చేసిన సభ్యులందరికీ కృతజ్ఞతలు.

**డా.ఎం.కమలకుమారి**
**ప్రిన్సిపాల్, ఎం.ఎస్.ఎన్. క్యాంపస్ కాకినాడ**

## నాక్ సాధనకు వీసీ గారి నిరంతర పర్యవేక్షణ



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్నో బాలారిష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకుంది. 12బి, ఐ.ఎస్.ఓ., నాక్ గుర్తింపులు నన్నయ విశ్వవిద్యాలయం సాధించడం గొప్ప విషయమే. వీసీ జగన్నాథరావు గారి నాయకత్వం, నిరంతర పర్యవేక్షణ తోనే నాక్ గుర్తింపును సాధించాం. సెల్ఫ్ స్టడీ రిపోర్ట్లను మరోసారి రివ్యూ చేసుకుని, అన్ని విభాగాలు అప్ డేట్ గా ఉంటే బాగుంటుందని ఆలోచన.

**డా.ఎ.మట్టారెడ్డి**
**డీన్, ఎగ్జామినేషన్స్**

## పరీక్షలకు సిద్ధమైనట్టు నాక్ ప్రిపరేషన్



విద్యార్థులు పరీక్షలకు సిద్ధమైనట్టు విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపును సాధించాలని ప్రతీ విభాగం ఎంతో కృషి చేసింది. వీసీ, రిజిస్ట్రార్, నాక్ క్రైటీరియా హెడ్స్, సభ్యులు, కోఆర్డినేటర్లు, సిబ్బంది అందరూ కమిట్మెంట్ తో పని చేసారు. సమష్టి కృషితో నాక్ బి ప్లెస్ గ్రేడ్ సాధించాం. అన్ని విభాగాలు అందంగా, ప్రణాళికబద్దంగా తీర్చిదిద్దారు. ఇదే విధానాలను కొనసాగిస్తూ భవిష్యత్ లో మరింత అభివృద్ధి సాధించాలి.

**డా.కె.నూకరత్నం**
**యూనివర్సిటీ ఇంజనీర్**

## నాక్ సాధనకు కృషి చేసిన అందరికీ అభినందనలు



నన్నయ విశ్వవిద్యాలయ తొలి వీసీగా ఆచార్య నిరూపరాణిగారు అకడమిక్స్‌కు బలమైన పునాదులు వేసారు. వీసీ జార్జ్ విక్టర్ గారు స్థలాన్ని, ప్రాంగణాన్ని, భవనాలను అభివృద్ధి పరిచారు. వీసీ ముత్యాలునాయుడు గారు నన్నయను పబ్లిక్ కు తెలియజేసి, 12బి గుర్తింపును సాధించేందుకు కృషి చేసారు. ప్రస్తుతం వీసీ జగన్నాథరావు గారు ఐ.ఎస్.ఓ., ఎ.ఐ.సి.టి.ఇ., గుర్తింపులతో పాటు విశ్వవిద్యాలయానికి ఎంతో అవసరమైన నాక్ గుర్తింపును సాధించారు. నాక్ సాధనకు కృషి చేసిన టీచింగ్, నాన్ టీచింగ్, స్వీపర్స్ అందరికీ అభినందనలు.

**ఆచార్య వై.శ్రీనివాసరావు**
**డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్**

## వీసీ గారి వినూత్న ఆలోచనలు అభినందనీయం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ సాధనలో వీసీ జగన్నాథరావు గారి ప్రోత్సాహంతో నావంతు కృషి చేసాను. నాక్ ఏడవ క్రైటీరియాకి మంచి మార్కులు వచ్చాయని చెప్పడానికి ఎంతో ఆనందిస్తున్నాను. వీసీ గారి వినూత్న ఆలోచనలు, బెస్ట్ ప్రక్టీస్ లు, ఇన్ హౌస్ జర్నల్ నన్నయవాణి, లైబ్రరీలో నన్నయ భారతి ప్రత్యేకతలుగా నిలిచాయి. నాక్ క్రైటీరియా సభ్యులకు, కోఆర్డినేటర్లుకు, రిజిస్ట్రార్, వీసీ గారికి అభినందనలు.

**డా.పి.విజయనిర్మల**
**ఎస్సీ, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్**

## వీసీ జగన్నాథరావు గారికి A++ గ్రేడ్



నాక్ గుర్తింపు విశ్వవిద్యాలయాలకు, కళాశాలలకు కాకుండా వ్యక్తులకు ఇస్తే వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారికి A++ గ్రేడ్ వస్తుంది. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి వీసీ జగన్నాథరావు విశేషమైన కృషి చేసారు. నన్నయవాణి నుండి అనేక వినూత్న కార్యక్రమాలతో విశ్వవిద్యాలయాన్ని ముందుకు నడిపించారు. నవంబర్ 14వ తేదీ వరకు నాక్ సాధన కోసం వీసీ గారి చేసిన కృషి గొప్పది. విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నాం.

**డా.పి.వెంకటేశ్వరరావు**
**డీన్ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్**

## టీమ్ అక్నూకు అభినందనలు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ టీమ్ కు నాక్ గుర్తింపును సాధించిన సందర్భంగా అభినందనలు. కోవిడ్ సంక్షోభం రాకుండా ఉంటే నాక్ గుర్తింపు మరింత ముందుగా వచ్చి ఉండేది. కోవిడ్ సంక్షోభంలో కూడా విద్య, విజ్ఞాన కార్యక్రమాలతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు.

**మహమ్మద్ నదీమ్**
**అసిస్టెంట్ ప్రొఫెసర్, కాకినాడ క్యాంపస్**

## తొలి సమావేశంలోనే నాక్ గ్రేడ్ సాధించాలన్నారు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు బాధ్యతలు స్వీకరించిన తొలిసమావేశంలోనే యూనివర్సిటీకి ఎ.ఐ.సి.టి.ఇ., నాక్ గుర్తింపులను సాధించాలని సూచించారు. లక్ష్యాలను సాధించిన వీసీ గారికి పరీక్ష విభాగం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాక్ గ్రేడ్ సాధించిన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు

**ఎస్.లింగారెడ్డి**
**కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్**

## నన్నయ గర్వించదగిన రోజు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్‌లతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అన్ని అనుబంధ కళాశాలలు గర్వించదగిన రోజు ఇది. మా యూనివర్సిటీ తొలిసారిగా నాక్ బి ప్లస్ గ్రేడ్ రావడం హర్షణీయం. నాక్ గుర్తింపుకు కృషి చేసిన వీసీ జగన్నాథరావు గారి నాయకత్వానికి అభినందనలు. విశ్వవిద్యాలయ సిబ్బంది అందరూ సమష్టిగా కృషి చేసి సాధించిన విజయం. ఇంటర్న్ షిప్ విద్యార్థుల ప్రయోజనార్థమైన నిర్ణయాలు వీసీ సమర్థవంతమైన నాయకత్వానికి నిదర్శనం.

**డా.ఎన్.సుగుణ**
**డైరెక్టర్, ఆదిత్య విద్యాసంస్థలు**

## నాక్ బి ప్లస్.. నన్నయ బి పాజిటివ్



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సాధించిన నాక్ బి ప్లస్ గుర్తింపును బి పాజిటీవ్ గా తీసుకొని మరింత అభివృద్ధిని సాధించాలని యూనివర్సిటీ అలుమ్ని తరుపున కోరుకుంటున్నాం. కమిట్మెంట్, కోపరేషన్, కోఆర్డినేషన్, కొలబ్రేషన్, క్రియేటీవ్ కంజీనియా, కన్ఫిడెన్స్ లతో అందరినీ కలుపుకుంటూ లక్ష్యాలను సాధించిన వీసీ జగన్నాథరావు గారికి అభినందనలు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి అలుమ్ని కృషి చేస్తుంది. నాక్ గుర్తింపు సాధించిన సందర్భంగా అందరికీ హృదయపూర్వక అభినందనలు.

**సుంకర నాగేంద్రకిషోర్**
**సెక్రటరీ, అనూరా అలుమ్ని అసోసియేషన్**

## ఉమ్మడి గోదావరి జిల్లాలకు గర్వకారణం



నాక్ గుర్తింపు రావడం విశ్వవిద్యాలయంతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలకు గర్వకారణం. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు నాక్ గుర్తింపు సాధించేందుకు ప్రయత్నించి విజయం సాధించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

**నందెపు నాగేంద్రరావు**
**యూనివర్సిటీ లీగల్ ఆఫీసర్**

## జగన్నాథరావు గారిని వీసీగా కొనసాగించాలి



నన్నయ విశ్వవిద్యాలయ వీసీ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అకడమిక్ గా విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేసిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారి కృషి అభినందనీయం. విశ్వ విద్యాలయంతో పాటు అనుబంధ కళా శాలలను మెల్కొల్పుతూ ఉన్నత విద్యాభివృద్ధికి ప్రయత్నిస్తున్నారు. వెబినార్స్, ఎల్.ఎం.ఎస్ ప్రోగ్రామ్స్ అనుబంధ కళాశాలలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయి. విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న వీసీ జగన్నాథరావు గారిని మరికొంతకాలం కొనసాగించాలని కోరుతున్నాం.

**కె.వి.ఆర్.ఎన్.నరసింహారావు**
**ప్రెసిడెంట్, ఆక్నూ ప్రైవేటు అఫిలియేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్**

## విశ్వ విద్యాలయానికి పరిపూర్ణత వచ్చింది



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి అవసరమైన అన్ని గుర్తింపులు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారి కృషి ఫలితంగా వచ్చాయి. దీంతో నన్నయ విశ్వవిద్యాలయం పరిపూర్ణత గల విశ్వవిద్యాలయంగా వెలుగొందుతుంది. మా తరంలో మీరు బెస్ట్ వీసీగా, బెస్ట్ అకడమిషియన్ గా గుర్తింపు పొందుతున్నారు. 100 పర్సెంట్ నిబద్ధత, లక్ష్యసాధన కలిగిన వీసీ హయంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధిని సాధిస్తుంది.

**హబీబ్ బాషా జాయింట్ సెక్రటరీ,**
**ఏపీ స్టేట్ డిగ్రీ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్**


## వీసీ గారి కృషి అభినందనీయం



నాక్ గుర్తింపు రావడం విశ్వవిద్యాలయంతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలకు గర్వకారణం. వీసీ జగన్నాథరావు గారు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు సాధించాలని ఎంతో కృషి చేశారు. వారి కృషి అభినందనీయం. ఎన్నో సమస్యలు ఎదురైన వాటన్నిటిని ఆయన పరిష్కరించుకుంటూ ధైర్యంతో ముందుకు సాగి విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపును తీసుకువచ్చారు. ప్రముఖ వీసీ కట్టమంచి రామలింగారెడ్డి గారు లాంటి స్థాయి కలిగిన వీసీ జగన్నాథరావు గారు. కృషితో నాస్తి దుర్భిక్షం అన్నట్టు వారి లక్ష్యసాధనను, ప్రయత్నాలను, పనులను ఆపకుండా సాగించి విజయం సాధించారు.

**జి. శ్రీనివాసరావు గవర్నమెంట్ రిటైర్డ్ ప్లీడర్**

## విశ్వ విద్యాలయానికి కొత్త శకం




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి కొత్తశకం ప్రారంభమైంది. వీసీ జగన్నాథరావు నాయకత్వంలో సమర్ధవంతమైన పరిపాలన అందుతుంది. సిబ్బంది అందరినీ కలుపుకుంటూ నాక్ గుర్తింపు సాధించిన వీసీ గారి కృషి అభినందనలతో బోధనేతర సిబ్బంది తరుపుణ ప్రశంస పత్రం.

**శ్రీనివాసరావు, డూప్లే బోధనేతర సిబ్బంది**

## నాక్ సాధనకు కృషి చేసిన అందరికీ శుభాకాంక్షలు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని టీచింగ్, నాన్ టీచింగ్, స్టూడెంట్స్, అలుమ్ని, అనుబంధ కళాశాలలు అందరికీ విశ్వవిద్యాలయం నాక్ గుర్తింపు సాధించిన సందర్భంగా శుభాకాంక్షలు. సమష్టి కృషితో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు లక్ష్యాన్ని సాధించారు. భవిష్యత్ లో నాణ్యత ప్రమాణాలు పెంపొందించుకుంటూ ఎ, ఏ ప్లస్ గ్రేడ్ లను లక్ష్యంగా చేసుకొని ప్రయత్నించాలని ఆకాంక్షిస్తున్నాను.

**ఆచార్య సునీత, ఈసీ మెంబర్**

## జగన్నాథరావు గారి కృషితోనే నాక్ గ్రేడ్



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఫస్ట్ సైకిల్ లో నాక్ బి ప్లస్ గుర్తింపు రావడానికి కృషి చేసిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారికి అభినందనలు. నాక్ ఎ గ్రేడ్ రావాలి, బి ప్లస్ గ్రేడ్ వచ్చినందుకు బాధగా ఉంది. భవిష్యత్ లో విశ్వవిద్యాలయం మరిన్ని ప్రమాణాలను పెంపొందించుకొని ఎ గ్రేడ్ ను సాధిస్తుందని ఆకాంక్షిస్తున్నాను. జగన్నాథరావు గారి టీమ్ వర్క్ కు ఫలితం నాక్ గుర్తింపు.

**డా. చప్పిడి కృష్ణ, ఆర్.జె.డి**

## భాగస్వామ్యం కావడం ఆనందం



నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు లభించడం హర్షనీయం. నాక్ సాధనలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉంది. విశ్వవిద్యాలయంలో నాక్ సాధన ప్రమాణాలను క్షుణంగా పరిశీలించేందుకు అవకాశం లభించింది. సెవన్ క్రైటీరియాల సభ్యులతో కలిసి టీమ్ గా పని చేసాం. నాక్ సాధన టీమ్ లో నన్ను భాగస్వామ్యం చేసిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారికి, రిజిస్ట్రార్, కోఆర్డినేటర్, ఎగ్జిక్యూటీవ్ కోఆర్డినేటర్, సభ్యులకు కృతజ్ఞతాభినందనలు.

**డా.ఎస్.మురళి మోహన్**
**ఫ్యాకల్టీ అసోసియేట్, ఐ.క్యూ.ఎ.సి**

## గూడెం క్యాంపస్ విద్యార్థికి రోజా ప్రశంసలు



మంత్రి రోజా చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని ందుకుంటున్న ఆదికవి గూడెం క్యాంపస్ విద్యార్థిని మాధవి కామాక్షి

జగనన్న స్వర్ణోత్సవం సం స్కృతిక సంబరాల్లో భాగంగా రాజమండ్రి జోన్ పోటీలు రాజమహేంద్రవరంలోని ఆనం కళా కేంద్రంలో నవంబరు 29,30 తేదీల్లో జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి రోజా ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. పోటీల్లో భాగంగా తాడేపల్లిగూడెం ఆదికవి నన్నయ క్యాంపస్ బీ ఫార్మశీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ తన నాట్యగురువు కె . ప్రశాంత్ కుమార్ ప్రోద్భలంతో కూచిపూడి నృత్యం ప్రదర్శించింది. విద్యార్థినిని మంత్రి రోజా ప్రశంసించి ప్రశంసా పత్రం అందచేశారు. క్యాంపస్ ప్రిన్సిపాల్ కొట్టి శ్రీరమేష్ , ఫార్మశీ కోర్సు సమన్వయకర్త డా . హీరాభట్టు , సిబ్బంది విద్యార్థినిని అభినందించారు.

## కెరియర్ ఆపర్చునిటీస్ ఇన్ డిజిటల్ మార్కెటింగ్ వర్క్ షాప్




ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ వారు నిర్వహించిన రెండు రోజుల కెరియర్ ఆపర్చునిటీస్ ఇన్ డిజిటల్ మార్కెటింగ్ అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమం క్యాంపస్ ప్రిన్సిపల్ డా. ఎం కమల కుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓఎన్జిసి జనరల్ మేనేజర్, హెడ్ హెచ్ ఆర్ కాకినాడ ఎస్సెట్ చెందిన శ్రీ డి.మాలిక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఈ యువభారతంలో అనేక ఉపాధి అవకాశాలకు ప్రముఖమైన విద్యావ్యవస్థలైనటువంటి ఐఐటి, ఐఐఎం నుంచి వచ్చిన అభ్యర్థులు మంచి అవకాశాలను పొందినప్పటికీ ఎంతో కష్టపడి వచ్చినా గవర్నమెంట్ కళాశాల విద్యార్థులు ముఖ్యంగా గ్రామీణ పట్టణ ప్రాంత విద్యార్థులు మంచి నైపుణ్యంతో ఓర్పుగా నిబద్ధతతో పని చేస్తున్నారు. వీరు ఉపాధి అవకాశాలు పొందడానికి మాత్రమే కృషి చేయాల్సి ఉంటుంది అట్టి ఉపాధి అవకాశాలు పొందడానికి ఇలాంటి శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయి అని పేర్కొన్నారు ఇలాంటి విద్యార్థుల నైపుణ్యతను పంపించే అంశాలపై ఓఎన్జిసి ఎప్పుడు తమ వంతు సహకారాన్ని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ కోశాధికారి డాక్టర్ డి శ్రీరామరాజుని మరియు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ ఎం కమల కుమారి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ హెచ్ ఓ డి డాక్టర్ డి అజయ్ రతన్, డాక్టర్ అప్పారావు, రజిత, మనోజ్ దేవా మరియు మణికంఠ తదితర బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. పిదప కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in